# సాక్షి 24|7

హైదరాబాద్

గురువారం 3-2-2011


## హి.. హు... హుర్రే!!

'హి హు బర్న్స్ అండ్ ఫారెస్ట్' నృత్యనాటిక ప్రదర్శనతో బుధవారం రవీంద్రభారతి హోరెత్తింది. వీనులవిందైన సంగీతం.. అద్భుత నృత్యాభినయం రక్తికట్టింది.

మధ్య పేజీల్లో▸



## ● హి హు బర్న్స్...



'హి హు బర్న్స్ అండ్ ఫారెస్ట్' నృత్య నాటికలు ప్రేక్షకుల్లో ఆలోచనలు రేకెత్తించాయి. సమాజంలోని మంచి,చెడులు..మనిషి జీర్ణించుకున్న దైవత్వాన్ని వివరించే ప్రయత్నం చేశాయి. రాష్ట్ర చలనచిత్ర,టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ,అభినయ థియేటర్ ట్రస్ట్,'అభినయ' జాతీయ నాటకరంగ మాసపత్రిక ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరిగింది. ఇబిలిస్, అల్లా, ఆడమ్స్ మూడు పాత్రలుగా సాగిన ఈ నాటకం ఆద్యంతం రక్తి కట్టించింది. ప్రఖ్యాత సంగీత దర్శకుడు నందలాల్ నాయర్ సంగీతం సమాకూర్చారు. టూరిజం, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్. చెల్లప్ప, సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఎం.కాంతారావు తదితరులు హాజరయ్యారు. - సిటీబ్యూరో, న్యూస్‌లైన్



